విశాలాంధ్ర
విజయనగరం
పేజ నెం. 9
బుధవారం 19, నవంబర్ 2025

భారీ అన్న ప్రసాద వితరణ

విశాలాంధ్ర - గుర్ల : మండలంలో కెల్ల శివాలయం వద్ద కమిటీ సభ్యులు కార్తీక మాసం పురస్కరించుకొని సందర్భంగా భారీ అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైకాపా నాయకులు కె.వి సూర్య నారాయణ రాజు, బొత్స అనూషకు అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం సుమారు రెండు వేల మంది భక్తులు అన్నదానంలో పాల్గొని స్వామి ప్రసాదం సేకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టిఐ వింగ్ కార్యదర్శి కెంగువ మధుసూదన్ రావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జమ్ము స్వామినాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతరావు, బెల్లాన బంగారంనాయుడు, సర్పంచ్, వైస్ సర్పంచ్, ఎంపీటీసీ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కెల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దళిత గిరిజన మైనార్టీలపై దాడులు అరికట్టాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : కేంద్రంలో నరేంద్రమోడీ అధికారం చేపట్టిన 12 ఏళ్ళ కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు విజయనగరం జిల్లా సిపిఐ నిర్మాణ భాద్యులు పి. కామేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం- ఆత్మగౌరవం కోసం దళిత, గిరిజన, మైనారిటీల పై దాడులను ఖండిస్తూ జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశవ్యాప్త ఆందోళనల పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక ఆర్టీసీ కంప్లెక్స్ వద్ద సిపిఐ విజయనగరం నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. కామేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారం చేపట్టిన 12 ఏళ్ళ కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయన్నారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామిక హక్కులను హరించే దుష్ట శక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. దేశంలో మతోన్మాదం, అణిచివేత, అంటరానితనం, కుల వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి మోడీ అండ్ కో ప్రభుత్వం పాతర వేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో- 2023 నివేదిక ప్రకారం, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వారిపై జరిగిన నేరాలకు 57,789 కేసులు: షెడ్యూల్డ్ తెగల (ఎస్టి) వారిపై జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదవ్వగా, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవ్వడం విచారకరమన్నారు. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగడం ఆందోళనకరమన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై సనాతన వాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమేనన్నారు. మోడీ పాలనలో ఎస్సి, ఎస్టి, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్థకమైందన్నారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయన్నారు. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారని మండిపడ్డారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారన్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలున్నాయి. గత స్థానిక సంస్థలలో బిసిలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేలసంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బిసిలు కోల్పోయారన్నారు. తెలంగాణాలో ప్రభుత్వ జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి,అందుకనుగుణంగా ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందని గుర్తు చేశారు. అదే విధంగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బిసిలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేస్తూ అన్నీ వర్గాల వారిని ఐక్యం చేస్తూ దేశవ్యాపితంగా నిర్వహిస్తున్న ఆందోళనలలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, లౌకిక వ్యవస్థను కాపాడేందుకు సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు 'సామాజిక న్యాయం సమానత్వం ఆత్మ గౌరవం' కోసం, జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చేపడుతున్న ఆందోళనల్లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ విజయనగరం నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్, సభ్యులు ఎస్.రంగరాజు, పొందూరు అప్పలరాజు, ఎ.రాములు, కె. స్రవంతి, పొడుగు రామకృష్ణ, బూర వాసు, వెలగాడ రాజేష్, సూరిడమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : దేశంలో దళిత గిరిజన మైనార్టీలపై దాడులు అరికట్టాలని. దేశంలోసామాజిక న్యాయం. సమానత్వసాధన ఆత్మగౌరవం కోసం. సిపిఐ పార్టీ దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి దక్షిణ దేవుడు సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు. కోట అప్పన్న మునకాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అధికారం గత 15 ఏళ్ల కాలంలో దళిత గిరిజన మైనారిటీలపై దాడులు మితిమీరి పోయాయని. దేశంలో మతోన్మాద పాలన కొనసాగుతుందని. అణచి వేత. అంటరానితనం. కుల.మత వివక్షత. హింస పెట్రేగి పోతున్నాయని. ఆర్ఎస్ఎస్. సంఘ్ పరివార్ కనుషన్నల్లో భారత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నారని. భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను సామాజిక న్యాయం సమానత్వం ను మోడీ ప్రభుత్వం సమాధి చేస్తుందన్నారు. అలాగే మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారని. తెలంగాణ రాష్ట్రం మాదిరిగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా జన గణనలో కులగనన చేపట్టి అందుకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని కోరారు. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు హత్యలకు పాల్పడుతున్నారని. ఆదివాసీల పొట్ట కొట్టేలా అడవి బిడ్డల హక్కులను హరించేలా సహజ వనరులను. అడవులను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు పాలకులు కుట్రలు పన్నుతున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా. భారత రాజ్యాంగం పరిరక్షణ కొరకు ప్రజాతంత్ర వాదులు అభ్యుదయవాదులు ప్రజలు భవిష్యత్తులో జరిగే పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు సూరి. వై బాబ్జి. సత్యనారాయణ. రాములు పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాలను సహించేది లేదు

నగర పాలక కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర - విజయనగరం : నగరంలో అనధికార, అనుమతి లేని నిర్మాణాలను, కట్టడాలను అనుమతించ బోమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. ఆయన ఆదేశాలతో ప్రణాళిక సిబ్బంది మంగళవారం ఉడా కాలనీలోని అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. నిర్మాణ సామగ్రిని అక్కడి నుండి తొలగించి వేశారు. పూర్తిగా నేలమట్టం అయ్యేంతవరకు సదరు అక్రమ నిర్మాణాన్ని పడగొట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నగర క్రమబద్ధీకరణ చర్యల్లో భాగంగా అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. దీంతో ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో గుర్తించిన అనుమతి లేని,అనధికార నిర్మాణాలను కూల్చివేస్తున్నామన్నారు. ఇప్పటికైనా నిర్మాణదారులు చైతన్యవంతులై నిర్మాణ అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అలాగే అదనపు భవనాల నిర్మాణాలు కూడా ఖచ్చితమైన అనుమతులు పొందాల్సిందేనని చెప్పారు. లేని పక్షంలో అనధికార నిర్మాణాలను కూల్చివేస్తామని స్పష్టం చేశారు.

రైతులు దళారులు, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు

విశాలాంధ్ర - భోగాపురం : రైతులు దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మి తక్కువ ధరలకు తమ మొక్కజొన్న పంటను విక్రయించి నష్టపోవద్దని జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ భోగాపురం మండల ప్రత్యేక అధికారి నడిపేన వెంకటేశ్వర రావు సూచించారు. మంగళవారం భోగాపురం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మెట్టు, పల్లం భూముల్లో భారీగా రైతులు మొక్కజొన్న సాగు చేసినట్లు తెలిపారు. పంటకు ప్రభుత్వం రెండు వేల నాలుగు వందలు కనీస మద్దతు ధర ప్రకటించిందని గుర్తుచేశారు. జిల్లాలో మొక్కజొన్న పంట కొనుగోలు ప్రారంభించేందుకు జిల్లా కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి ప్రభుత్వానికి ఇప్పటికే నివేదిక పంపించారని తెలిపారు. అనుమతులు వచ్చిన వెంటనే కలెక్టర్ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వం కు మద్దతు ధరకు పంటను కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. రైతులను మభ్యపెట్టి తక్కువ ధరలకు పంటను కొనే ప్రయత్నం చేసే దళారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమణమ్మ, ఎంపీడీవో డి. స్వరూపారాణి పాల్గొన్నారు.

రహదారులపై పశువులను విడిచిపెడితే చర్యలు తప్పవు

విజయనగరం ట్రాఫిక్ సిఐ సిహెచ్.సూరి నాయుడు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలో రహదారులపై పశువులు స్వేచ్ఛగా సంచరించే విధంగా విడిచిపెడితే చట్టపరమైన చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ సిహెచ్. సూరినాయుడు హెచ్చరించారు. రహదారులపై పశువులు సంచరించడం వలన రహదారి ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల ప్రాణాలు, వాహనదారుల భద్రత దృష్ట్యా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రహదారులపై పశువులు తిరగడం వలన ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉన్నందున, పశువుల యజమానులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పశువులను నిర్లక్ష్యంగా రహదారులపై వదిలిపెడుతున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుంది. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడేలా చేసే విధంగా పశువులను రోడ్లపై తిరగనిచ్చిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ హెచ్చరించారు.జిల్లాలో ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌకర్యం దృష్ట్యా ప్రతి ఒక్కరు సహకరించాలని ట్రాఫిక్ సిఐ సిహెచ్.సూరి నాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సచివాలయ సిబ్బందికి షాకజ్ నోటీసులు జారీ

విశాలాంధ్ర - రామభద్రపురం : క్రమశిక్షణ విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తే లేదని, సచివాలయ సిబ్బంది అందరూ సకాలంలో హాజరు కావాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం రామభద్రపురం సచివాలయం 3 నీ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి సేవా కార్యకలాపాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అలాగే, సచివాలయంలో సిబ్బంది సమయానికి వస్తున్నారా లేదా ఆరా తీశారు.హాజరు పట్టి నమోదు, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, వివిధ విభాగాల పనితీరు పై సమగ్రంగా కంప్యూటర్లలో తనిఖీ చేశారు. కొంత మంది సిబ్బంది నిర్దేశిత సమయానికి విధులకు హాజరు కాకపోవడం పట్ల కలెక్టర్ వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడికక్కడే ఆ ముగ్గురు సిబ్బందిపై సోకజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే సిబ్బంది క్రమశిక్షణపై రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేసిన కలెక్టర్ గారు, విధులకు హాజరై మూవ్మెంట్ రిజిస్టర్ లో నమోదు చేయకుండా బయటకు వెళ్లిన వారికి వారికి కచ్చితంగా పనిష్మెంట్ ఉండాలని అన్నారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలందించడంలో ఎలాంటి అలసత్వం సహించబోదని ఆయన హెచ్చరించారు. సచివాలయ వ్యవస్థ ప్రజలకు అత్యంత సమీపంగా సేవలందించే వేదిక కాబట్టి, ప్రతి ఉద్యోగి సమయపాలన, బాధ్యత, క్రమశిక్షణతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

దాతల సహకారంతో పాఠశాల గదులకు గ్రిల్స్ ఏర్పాటు

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రమైన జామిలోని జిల్లా పరిసత్ ఉన్నత పాఠశాలలో గతంలో నాడు-నేడు పథకంలో నూతనభవనాలను కట్టడం జరిగింది. కానీ భవనాల తరగతి గదులకు గ్రిల్స్ వేయకపోవడంతో గదులు నిరుపయోగంగా మారాయి. మరోవైపు తగినన్ని గదులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయాన్ని గుర్తించిన ప్రముఖ సామాజిక సేవకుడు బందారు చినబాబు, ఆయన కుమార్తె వేణుమాధురిలు తరగతి గదులకు అవసరమైన గ్రిల్స్ ఏర్పాటు చేసారు. తయారు చేయించిన గ్రిల్స్‌కు తాము పంపించిన నగదు రూ.50 వేలును పాఠశాల హెచ్ఎం ద్వారా తయారీ దారునికి అందజేసారు. తమ పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తున్న చినబాబుకు, ఆయనే కుమార్తె వేణుమాధురిగా హెచ్ఎం, ఉపాధ్యాయ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. అలాగే పాఠశాల క్రీడామైదానాన్ని సైతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకువచ్చారు.

రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన కానిస్టేబులు మూర్తి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా పోలీసుశాఖలోని ట్రాఫిక్ కానిస్టేబులుగా పని చేస్తూ, ఇటీవల కాకినాడలో జరిగిన 14వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తైక్వాండో పూమ్సే- 2025 పోటీల్లో బంగారు పతకం సాధించడంతో పాటు, త్వరలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసుశాఖ ట్రాఫిక్ పోలీసు స్టేషనులో కానిస్టేబులుగా పని చేస్తున్న బి.ఎస్.ఎన్. మూర్తి ఇటీవల కాకినాడలో జరిగిన 14వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తైక్వాండో పూమ్సే -2025 పోటీల్లో జిల్లా తరుపున పాల్గొన్నారన్నారు. ఈ పోటీలు నవంబర్ 14 నుండి 16 వరకు కాకినాడలో జరగగా, బి.ఎస్. ఎన్.మూర్తి బంగారు పతకం సాధించారని తెలిపారు. స్పోర్ట్స్ రాణించాలంటే శారీరక దృఢత్వం ఎంతో ముఖ్యమని, ఆరోగ్యం కాపాడుకుంటూ రానున్న రోజులలో జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి జిల్లా పేరును, జిల్లా పోలీసుశాఖ ప్రతిష్టను జాతీయ స్థాయిలో నిలిపాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి తైక్వాండో పూమ్సే ఛాంపియ న్షిప్లో బంగారు పతకం సాధించిన బి.ఎస్.ఎన్.మూర్తి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ గార్ని పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా, కానిస్టేబులు మూర్తిని జిల్లా ఎస్పీ అభినందించి, మూర్తి క్రీడా ప్రతిభను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, ఎస్బీ సిఐ ఎవి లీలారావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన వక్రత్వం పోటీలు

విశాలాంధ్ర - గంట్యాడ : గంట్యాడ మండలం స్థానిక శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు " గ్రంధా లయాలు" అనే అంశంపై వ్యాసరచన " గ్రంధా లయాలు - ప్రాముఖ్యత "వకృత్వం పోటీ సందేశాత్మక చిత్రం పై చిత్రలేఖనం నిర్వహించడం జరిగింది. అలాగే ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మ్యూజికల్ చైర్ గేమ్స్‌లి ఆడించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు వారోత్సవాల ముగింపు రోజు అనగా 20వ తారీఖున ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేయబడుతుందని గ్రంథాలయ అధికారి కే శ్రీనివాస్ తెలిపారు.

జిల్లా ఖోఖో సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : ఖోఖో సంఘ జిల్లా సర్వసభ్య సమావేశం ఈ నెల 20వ తేదీ సాయంత్రం 4 గంటలకు హొటల్‌లో జరగనుందని ఖోఖో సంఘ జిల్లా అధ్యక్షులు పెనుమజ్జ విజయలక్ష్మి, కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి ఈ సమావేశం నిర్వహించనున్నట్టు వారు పేర్కొన్నారు. అన్ని సభ్యులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై ఎన్నికల ప్రక్రియలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పాడి రైతుల అభివృద్ధే ధ్యేయం

విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్

విశాలాంధ్ర - దత్తిరాజేరు : పాడి రైతుల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ఎల్లప్పుడూ కృషి చేయడం జరుగుతుందని విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనందరావు తెలిపారు. మండలంలో పెద మానాపురం పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన డెయిరీ పార్లర్ మంగళవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పాడి రైతుల కోసం ఆరోగ్య సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగు తుందన్నారు. అలాగే 1500 కోట్లు వార్షిక టర్నోవర్ కలిగిన డైరీని మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్య క్రమంలో డైరీ డైరెక్టర్ ఎర్ని సన్యాసి నాయుడు, డైరీ సిఓ ప్రసాద్ రావు, గర్భాం, రామబద్రపురం ప్లాంట్ మేనేజర్లు, రామచంద్రరావు, సింహాద్రి నాయుడు బాబు, పార్లర్ ఏజెంట్ లక్ష్మి, పలు గ్రామాల డైరీ సెక్రటరీలు అధ్యక్షులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - బాడంగి : మండలం పెద్దపల్లి హత్యాయత్నం కేసు కు సంబంధించి నిందితుడు కృష్ణను అరెస్ట్ చేసామని ఎస్ఐ తారకేశ్వరరావు స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సొంత తమ్ముడు గురుమూర్తి పై కృష్ణ కత్తితో దాడి చేశాడని తెలిపారు. దీంతో ఆయనను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని ఆయన తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర - మెంటాడ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రేపు మధ్యాహ్నం 1.15 గంటల నుండి 3 గంటల వరకు రెండవ విడత 'అన్నదాత సుఖీభవ', పి.యమ్ కిషాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా లైవ్ ద్వారా ప్రసారం చేయనున్నారు.ఈ లైవ్ ప్రోగ్రామ్ మెంటాడ మండలంలోని 13 రైతు సేవా కేంద్రాలలో ప్రత్యక్ష ప్రసారం కానున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఇక మెంటాడ మండలంలో ధాన్యం కొనుగోలు కార్యక్రమాల ప్రారంభోత్సవం కూడా జరుగనుంది.పి.ఏ.సి.యస్ మెంటాడ వారిచే ఉదయం 11.30 గంటల తరువాత "ధాన్యం కొనుగోలు కేంద్రం" ప్రారంభోత్సవం నిర్వహించబడుతుంది.ముందుగా పి.ఏ.సి.యస్ జక్కువ వారిచే ఉదయం 10 గంటలకు 'ధాన్యం కొనుగోలు కేంద్రం" ప్రారంభోత్సవం జరుగనున్నది.ఈ కార్యక్రమాలలో రైతులు, ప్రజా ప్రతినిధులు, సహకార సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు వేపాడలో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వ్యవసాయ రైతులను ఆదు కునేందుకు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ రెండవ విడత నిధులు నేడు విడుదల చేయడం జరుగుతుందని ఎస్.కోట ఎమ్మెల్యే కాల్ లలిత కుమారి అన్నారు. ఈ మేరకు బుధవారం వేపాడ మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు మండల కేంద్రమైన వేపాడ గ్రామంలో 'అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్' పథకం రెండో విడతగా రూ.7 వేల నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొని రైతులతో మాట్లాడనున్నారు. వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే లలిత కుమారి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. రైతులకు సౌకర్యంగా, పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యంలో ఈ కేంద్రం ప్రారంభం ప్రత్యేకత సంతరించుకుందని ఈ కార్యక్రమాలకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విస్తృతంగా హాజరు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

మల్లిఖార్జున స్వామి దేవాలయంలో అరుదైన అద్భుతం

శివలింగాన్ని తాకిన పవిత్ర సూర్యకిరణాలు

విశాలాంధ్ర - రాజాం : సంతమార్కెట్ ప్రాంతంలో వెలసిన శ్రీ మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో మంగళవారం అరుదైన ఆధ్యాత్మిక దృశ్యం చోటుచేసుకుంది. ఉదయం సమయంలో గర్భగుడిలో ఉన్న శివలింగంపై నేరుగా సూర్యకిరణాలు ప్రసరించడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసి పోయింది. సూర్యకిరణాలు శివలింగాన్ని తాకిన ఆ క్షణాన్ని ప్రత్యక్షంగా చూడటానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఆ దృశ్యాన్ని తమ జీవితంలో ఒక ప్రత్యేకమైన దైవ అనుభూతిగా భావిస్తూ భక్తులు శ్రీ స్వామివారికి ముక్కోటి నమస్కారాలు అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు యశ్వంత్ స్వామి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భగవంతుని కృపగా లభించే ఈ దివ్య దృశ్యం ప్రతి సంవత్సరం ప్రత్యేక దినాల్లో మాత్రమే కనిపిస్తుందని ఆయన తెలిపారు.కార్తీక మాసం ప్రారంభానికి ముందు గత అక్టోబర్ నెలలో కూడా ఇదే విధంగా సూర్యకిరణాలు శివలింగాన్ని తాకినట్లు తెలిపారు. నేడు కార్తీక మాసంలో దైవకిరణాలు శివలింగాన్ని అలంకరించడం విశేషమైందని అర్చకులు యశ్వంత్ స్వామి పేర్కొన్నారు. భక్తులు ఈ దృశ్యాన్ని శుభసంకేతంగా భావిస్తూ ఆలయంలో ప్రత్యేక దర్శనాలు కొనసాగించారు.

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలలో భాగంగా సీతం కళాశాలలో ఒక ప్రత్యేకమైన పుస్తక ప్రదర్శనను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఒకే వేదికపైకి తీసుకొచ్చి, పుస్తక పఠన ఆనందాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్, ప్రిన్సిపల్, డీన్లు, గ్రంథాలయాధికారిణీని, గ్రంథాలయ సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. వీరందరూ చురుకుగా పాల్గొని, విద్యార్థులు పుస్తక పఠనాన్ని నిత్య అలవాటుగా మార్చుకోవాలని ప్రోత్సహించారు. ఈ ప్రదర్శనలో వివిధ రకాల పుస్తకాలు ప్రదర్శించబడగా, విద్యార్థుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని మరింత ఆసక్తిదాయకంగా మార్చడానికి, గ్రంథాలయ విభాగం పుస్తక సమీక్షా పోటీలు, పఠన సవాళ్లు మరియు సాహిత్య క్విజ్‌లు వంటి అనేక పోటీలను నిర్వహించింది. విజేతలకు బహుమతులు అందజేయగా, ఇతర విద్యార్థులు కూడా పుస్తకాలపై మరింత ఆసక్తి చూపేందుకు ప్రేరణ పొందారు.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం విద్యార్థులను గ్రంథాలయాన్ని తరచుగా సందర్శించడానికి, విభిన్న పుస్తకాలను అన్వేషించడానికి మరియు జ్ఞానం, కల్పనాశక్తిని అభివృద్ధి చేసేందుకు సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఉపయోగపడతాయనే ఉదేశ్యం తో ఏర్పాటు చేయటం జరిగింది.సీతం కళాశాల బలమైన పఠన సంస్కృతిని ప్రోత్సహిస్తూ, ప్రతి విద్యార్థికి సమృద్ధి చెందిన విద్యా అనుభవాలను అందించడానికి కట్టుబడి ఉంటుంది.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిల్వగదులు మాత్రమే కాకుండా, అభ్యాసం, సృజనాత్మకత మరియు వ్యక్తిగత వికాసానికి ప్రేరణనిచ్చే ప్రదేశాలని గుర్తు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.

మెరకముడిదాంలో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా మంగళవారం గ్రంథాలయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం, వ్యకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పరిశి నాయుడు, లైబ్రేరియన్ ఏ. బుచ్చం నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల లైబ్రరీకి మదర్ థెరిసా సేవా సంఘం పుస్తకాల వితరణ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మదర్ తెరిసా సేవా సంఘం బ్లడ్ డోనర్స్ క్లబ్ సంస్థ ద్వారా, 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా, జిల్లా గ్రంథాలయ సేవా సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పుస్తక వితరణ కార్యక్రమంలో పట్టణంలో ఉన్న గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లైబ్రరీకి మదర్ తెరిసా సేవా సంఘంకాంపిటేటివ్ ఎగ్జామ్స్ బుక్స్ ను సేవా సంఘం అధ్యక్షులు- త్యాడ ప్రసాద్ పట్నాయక్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డా.కె.రేఖకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సేవాసంఘం వ్యవస్థాపకులు- అబ్దుల్ రవూఫ్, అధ్యక్షులు - కె.ఎర్నాయుడు, ప్రధాన కార్యదర్శి- రత్నాల బాలకృష్ణ, గమ్యం స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు- వేమలి చైతన్య బాబు, కాలేజీ లెక్చరర్స్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తులు గ్రామీణ ప్రాంతాల వారికి చేరువ చేసేందుకే రూరల్ పార్లర్‌లు

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో గర్భాం, మెరకముడిదాం గ్రామాల్లో మంగళ వారం విశాఖ డైరీ రూరల్ పార్లర్ లను ఆ సంస్థ చైర్మన్ ఆడారి ఆనందరావు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు విశాఖ డైరీ పాల ఉత్పత్తులు చేరువ చేసేందుకు ఈ రూరల్ పార్లర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ పాల ఉత్పత్తులు ఉపయో గించుకొని అంతా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. గర్భాంలో చందక రవణమ్మ రూరల్ డైరీ పార్లర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, తాడ్డి సన్యాసి నాయుడు, చందక సాంబమూర్తి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
విజయనగరం
బుధవారం 19, నవంబరు 2025

అంగన్వాడి కేంద్రమును తనిఖీ చేసిన ఎంపీడీవో రత్నం

విశాలాంధ్ర -రామభద్రపురం: అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి రత్నం. మంగళవారం పాత రేగ , కొత్త రేగ, కోట శిర్లం గ్రామాలలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులను అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులు వేతన ధరలు కొలతల తగ్గ పని చయాలని అలాగే నాణ్యతతో కూడిన పనులు చేయాలని అన్నారు.

వంద అడుగుల్లో పాతిపెట్టిన వైసీపీ దయ్యాలు బయటకు వస్తాయి

చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి:అవినీతి అక్రమ సంపాదనకు అలవాటు పడిన జగన్ అండ్ కంపెనీ లను 100 అడుగుల లోతులో పాతిపెట్టిన డబ్బులు చూసేసరికి ఆత్మలు బయటకు వస్తాయని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఎద్దేవా చేశారు.. చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలన జరిపిన ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. గడిచిన గత ఐదేళ్ల వైసిపి పాలనలో జంగిల్ రాజు పాలన జరిగిందని అన్నారు. ఆటవిక పాలనతో ప్రజలను తప్పుతో పట్టించి ధన అర్జన ధ్యేయముగా వైసిపి జరిపిన పాలనకు ప్రజలు స్వస్తి పలికారు అన్నారు. పెద్దల నానుడు ప్రకారం ఆడ దెయ్యాన్ని 16 అడుగులు, మగ దెయ్యాన్ని 12 అడుగులు పాతి పెట్టాలి అనే నానుడికి నిదర్శంగా వైసిపి అండ్ కంపెనీ దయ్యాన్ని 100 అడుగులు పాతి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. 100 అడుగులు పాతిపెట్టిన డబ్బు కట్టలు వాసన చూసేసరికి వైసిపి దెయ్యాలు మళ్లీ బయటకు వస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో పెట్టుబడులను పెట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి పారిశ్రామికవేత్తను వైసీపీ నాయకులు జగన్ పరిపాలనలో ఆందోళనకు గురి చేయడం వలన ఏ ఒక్కరూ ముందుకు రాలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విశ్వ ప్రయత్నాలను జరిపి విదేశాలను పర్యటించి పారిశ్రామికవేత్తలతో విశాఖపట్నంలో హబ్ గా మార్చి పలు పరిశ్రమలను ఏర్పాటు చేయుటకు కృషి జరపడాన్ని చూసి వైసిపి నేతలు ఆరోపణ చేయడం సరికాదన్నారు. పార్టీలకు అతీతంగా 13 లక్షల కోట్లతో విశాఖపట్నం ప్రధాన కేంద్రముగా చేసుకొని సుమారు 16 లక్షల ఉద్యోగాలు కల్పించుటకు ప్రపంచ రికార్డులను తిరగరాస్తు చంద్రబాబు నాయుడు పరిశ్రమల స్థాపనకు జరిపిన కృషిని ప్రతి ఒక్కరూ ప్రసశించాలన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం లోని గుర్ల మండలంలో 5వేల ఏర్పాటు చేయనున్న ఐరన్ ఫ్యాక్టరీ కి సంబంధించి స్థల స్థల సేకరణకు పార్టీలకు అతీతంగా రైతులకు ఇటువంటి నష్టం వాటిల్లకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గుర్ల మండలంలో ఏర్పాటు చేయనున్న ఐరన్ కంపెనీ ద్వారా పరువురికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి అన్నారు. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసిన సిఐఏ సదస్సు కారణంగా ప్రపంచ స్థాయిలోనే ఆంధ్రప్రదేశ్ తో పాటు విశాఖపట్నంనికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగన రామారావు , గరివిడి మండలం మాజీ ఎంపీపీ పైల బలరాం, మాజీ ఆర్ ఇ సి ఎస్ చైర్మన్ ధర్నాల రామచంద్రుడు, గరివిడి నాయకులు సురేష్, చీపురుపల్లి మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

విశాలాంధ్ర మొబైల్ బుక్హౌస్ ను ప్రారంభించిన సీఐ అశోక్ కుమార్

పుస్తక పఠనం మనసును మార్చే శక్తి కలిగి ఉంది ప్రజల్లో పుస్తకాలు చదువుపై అలవాటు పెంపొందాలి: సీఐ అశోక్ కుమార్

విశాలాంధ్ర-రాజాం: వేగంగా మారుతున్న డిజిటల్ యుగంలో మనిషి జీవనశైలి పూర్తిగా మారిపోయినా, పుస్తక పఠనం ఇచ్చే జ్ఞానం ఎప్పటికీ శాశ్వతమని రాజాం సీఐ అశోక్ కుమార్ పేర్కొన్నారు. పాలకొండ రోడ్డులో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పుస్తక ప్రదర్శనను సీఐ.కె.అశోక్ కుమార్, ఎస్సై వై.రవి కిరణ్, సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడుయాదవ్‌తోకలిసిప్రారంభించారు.ప్రదర్శన లో వివిధ తరగతులకు చెందిన పుస్తకాలు, నవలలు, చరిత్ర గ్రంథాలు, పిల్లల కథా పుస్తకాలు, ప్రేరణాత్మక రచనలు, వ్యాసాలు, నిఘంటువులు విస్తృతంగా అందుబాటులో ఉండటం సీఐ ని ఆకట్టుకుంది. ప్రతి స్టాల్ వద్ద ఆగి పుస్తకాల విషయాలను తెలుసుకుంటూ ప్రజలతో మాట్లాడుతూ పఠనం సంస్కృతి ఎంత ముఖ్యమో గుర్తుచేశారు.ఈ సందర్భంగా సీఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ"స్మార్ట్‌ఫోన్‌లు, ఇంటర్నెట్, సోషల్ మీడియా ప్రభావం పెరిగినంతగా ప్రజల్లో పుస్తకాల పట్ల ఆసక్తి తగ్గిపోతుంది. కానీ నిజమైన జ్ఞానం మనకు పుస్తకాలు మాత్రమే ఇస్తాయి. పుస్తకం మనసుని నింపుతుంది, మనసులోని సందేహాలను తొలగిస్తుంది, మనిషిని మంచి దిశగా తీసుకెళుతుంది" అని చెప్పారు"పుస్తకాలు చదివే వ్యక్తులు సమాజాన్ని సరిచేసే శక్తి కలిగి ఉంటారు. నేరాలు తగ్గడానికి, యువత తప్పు దారుల్లోకి వెళ్లకుండా ఉండడానికి కూడా పుస్తక పఠనం గొప్ప పాత్ర పోషిస్తుంది" అని గుర్తుచేశారు.ప్రదర్శనను సందర్శిస్తున్న చిన్నారులతో మాట్లాడుతూ, వారి చేతిలోని పుస్తకాలను చూసి సీఐ అశోక్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. "ఇలాంటి పుస్తక ప్రదర్శనలు తరచుగా జరగాలి. పుస్తకాన్ని ప్రేమించే వారికి ఈ ప్రదర్శనలు ఒక పండుగలా ఉంటాయి" అని ప్రశంసించారు.నిర్వాహకులనుఅభినందిస్తూ "సమాజంలో మంచి ఆలోచనలను పెంపొందించే గొప్ప కార్యక్రమం ఇది. ప్రతి ఇంటిలోనూ పుస్తకాలు కొనుగోలు చేసే అలవాటు రావాలి" అని సీఐ ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజాం ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు రాజాం విశాలాంధ్ర ప్రతినిధి డి.రామారావు, పీపుల్స్ విజన్ శర్మ, ఉరిటి జగదీష్, గుడిబండ సూర్యనారాయణ, మండా శ్రీధర్, భీంపల్లి తిరుపతి, పాలపర్తి గణేష్, ముతికి కిషోర్, వద్దాది రాజేష్, తీగల మోహన్, గార మన్మధరావు, కె.ఎస్.మూర్తి తదితరులు, శ్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ గట్టి పాపారావు, జ్ఞానజ్యోతి స్కూల్ కరస్పాండెంట్ నడికుప్పల తారకేశ్వరరావు,జన విజ్ఞాన వేదిక నాయకులు జరజాన నీలయ్య మాస్టర్, బహుజన సమాజ్ పార్టీ నాయకులు బుద్ధుడు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారినీ పార్టీ గుర్తిస్తుంది

చింతల

విశాలాంధ్ర-రామభద్రపురం:తెలుగుదేశం పార్టీ కొరకు కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నూతనంగా ఎన్నుకోబడిన మండల స్థాయి కమిటీ సభ్యులకు ఆయన ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షుడిగా కరణం విజయభాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా చింతల చిన్నమ్మ తల్లి మాస్టరు తదితరులు నినుకోవడం జరిగింది. అనంతరం అందరికీ ఘనంగా సత్కరించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గమంతా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గట్టిగా కష్టపడి పని చేసి సర్పంచ్లను ఎంపీటీసీలను గెలిపించుకోవాలని కోరారు. నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండదండలుగా నిలబడుతుందని అన్నారు. మన శాసనసభ్యులు బేబీ నాయన ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మండల ప్రాదేశిక సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి ప్రజల పట్ల మర్యాద సేవా దృక్పథం తప్పనిసరి

కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర - బొబ్బిలి :జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మంగళవారం బొబ్బిలి మండలంలోని సాయినగర్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలనుపరిశీలించారు.సచివాలయంలో సిబ్బంది హాజరు, వివిధ శాఖల సేవల అమలు, రికార్డు నిర్వహణ, ప్రజలు పొందే సంక్షేమ పథకాల స్థితిగతులపై ఆరా తీశారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సచివాలయ సిబ్బందికి సేవా దృక్పథం తప్పనిసరి అని, ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. సమయపాలన పాటించాలని ఆదేశించారు. సచివాలయ స్థాయిలో చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రజలకు పెద్ద ఇబ్బందులు కలిగించే అవకాశం ఉన్నందున, ప్రతి ఉద్యోగి తన బాధ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సేవలు అందజేయడంలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని, ప్రజలకు సమయానికి, పారదర్శకంగా సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

అన్న క్యాంటీన్లను క్షేత్రస్థాయిలో పరిశీలన

విశాలాంధ్ర -విజయనగరం : పరిశుభ్ర వాతావరణంలో రుచికరమైన ఆహారాన్ని అందించడమే అన్న క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశ్యమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు.ఆయన ఆదేశాలతో నగరంలో ఉన్న 3 అన్న క్యాంటీన్ల పరిసరాలను ప్రతిరోజు సిబ్బంది పరిశుభ్రపరుస్తున్నారు. ఆహ్లాదకర వాతావరణంలో అన్నార్తులకు శుచికరమైన ఆహారాన్ని అందించి సంతృప్తి పరచాలని సిబ్బందికి ఆయన సూచించారు. దీంతో అన్న క్యాంటీన్లకు వచ్చే వారిని అతిధులుగా భావిస్తూ సిబ్బంది మర్యాదపూర్వకంగా ఆహ్వానిస్తూ ఆహారాన్ని అందిస్తున్నారు. దీంతో అన్నార్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రతిరోజు అన్న క్యాంటీన్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. అక్కడ గుర్తించిన లోటుపాట్లను సరి చేసేందుకు వెనువెంటనే తగు ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. దీంతో అన్న క్యాంటీన్ల ఔన్నత్యం పెరుగుతూ వస్తుందన్నారు. అన్నార్తుల ఆదరణ కూడా ఎక్కువగా ఉండడం విశేషం అన్నారు. ముఖ్యంగా మహిళలు కూడా అన్న క్యాంటీన్లకు వచ్చి ఆహారాన్ని తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందివ్వడమే లక్ష్యం

విశాలాంధ్ర -విజయనగరం :ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందివ్వడమే లక్ష్యంగా తాము కృషి చేస్తున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. అందువల్లనే ప్రతి 15 రోజులకు ఓసారి నగరంలో ఉన్న అన్ని వాటర్ ట్యాంకులను పరిశుభ్రపరుస్తున్నట్లు చెప్పారు. ఆయన ఆదేశాలతో సిబ్బంది మంగళవారం వాటర్ ట్యాంకుల పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుళాయిల ద్వారా సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందిస్తున్నామన్నారు. పైప్ లైన్ లీకేజ్ సమస్యలను లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో ప్రతిరోజు నీటి నాణ్యత పరీక్షలను చేపడుతున్నామన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడం శ్రేయస్కరమని చెప్పారు.

కార్తీకమాసం సందర్భంగా శివాలయంలో ఘనంగా అన్నసమారాధన

విశాలాంధ్ర-గరివిడి:గరివిడి మండలంలో కొనూరు గ్రామ శివాలయంలో కార్తీక మాసం సందర్భంగాభక్తిశ్రద్ధలతో అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాములు, మాజీ సర్పంచ్, ఆలయ ధర్మకర్త జి.ఎ.ఎన్. రాజు, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అంగన్వాడీ సేవల నాణ్యతపై రాజీ ప్రసక్తే లేదు

కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి



విశాలాంధ్ర - బొబ్బిలి : జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మంగళవారం బొబ్బిలి మండలం పారాది గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, సౌకర్యాలు, రికార్డు నిర్వహణపై ఆరా తీశారు.తనిఖీలో భాగంగా, మంగళవారం మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంలో టమాట పప్పు వండవలసి ఉన్నప్పటికీ అది తయారు చేయకపోవడం గుర్తించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నిర్లక్ష్యానికి బాధ్యురాలైన అంగన్వాడి వర్కర్ ను తక్షణ చర్యగా సస్పెండ్ చేయాలని ఆదేశించారు.అదేవిధంగా, గత మూడు రోజులుగా అంగన్వాడి కేంద్రంలో హాజరు నమోదు చేయకపోవడం పట్ల కూడా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సంబంధిత సీడీపీఓ కు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో అంగన్వాడీ సేవల నాణ్యతపై ఎలాంటి రాజీ లేదని, పిల్లల ఆరోగ్యం మరియు పోషకాహారంపై నిర్లక్ష్యాన్ని అసలు సహించబోమని కలెక్టర్ గారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కాసేపు సరదాగా గడిపి పిల్లలతో ముచ్చటించారు.

వైయస్సార్‌పీ నేతలు టిడిపిలో చేరిక

ఎమ్మెల్యే అదితి గజపతి రాజు సన్మానం

విశాలాంధ్ర -విజయనగరంఫోర్ట్:విజయనగరం నియోజకవర్గంలోని జమ్మూ ఆరో డివిజన్‌కు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఎక్స్ వైస్ సర్పంచ్ బార్నాల శ్రీను, వార్డు యువత అధ్యక్షులు బార్నాల శేఖర్, బార్నాల సంజీవరావు, కోట్ల వెంకట్రావు తదితరులు విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక నమోదు చేసుకున్నారు.నూతనంగా పార్టీలోకి చేరిన నాయకులను ఎమ్మెల్యే అదితి గజపతి రాజు ఆహ్వానిస్తూ హర్షం వ్యక్తం చేశారు. వారు టిడిపి బలోపేతానికి కృషి చేస్తారని ప్రకటించారు. ఈ చేరికతో స్థానిక కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తూ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంటా రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి కోదండరాం తదితరులు పాల్గొన్నారు.

పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణ ప్రజలు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా పరిసరాలు పరిశుభ్రత పాటించాలని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య వాహనాలకు అందించాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు.మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి, పర్యావరణ ఇంజనీర్ సోమేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మున్సిపల్ మార్కెట్, గౌడ వీధి, ఎన్టీఆర్ బొమ్మ, రామ టాకీస్ రోడ్డు మరియు బలిజిపేట రోడ్డు ఏరియాలలో పర్యటించారు.గౌడ వీధి ఏరియాలో పశువుల పెంపకం దారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ మార్కెట్ ను పరిశీలించి ప్రతిరోజు బ్రష్షింగ్ చేయించాలని, కాంపాక్టర్ బిన్లు వచ్చేవరకు ట్రాక్టర్ ద్వారా చెత్తలను ఎత్తివేయించాలని ఆదేశించారు. రామ టాకీస్ రోడ్డులో ఖాళీ స్థలంలో ఉన్న చెత్తలను ఏరి వేయించాలని ఆదేశించారు. బలిజిపేట రోడ్డు ఏరియాలో త్రాగునీటి సరఫరా పరిశీలించి సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

ఘనంగా క్లీన్ అండ్ గ్రీన్-థీమ్ 5పై శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-రాజాం:రాజాం మండల పరిషత్ కార్యాలయంలో ఈ రోజు క్లీన్ అండ్ గ్రీన్ థీమ్ 5 పై విస్తృతంగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత, హరిత వాతావరణం, వ్యర్థాల సరైన నిర్వహణ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు పాల్గొని ఆసక్తిగా శిక్షణ పొందారు. గ్రామస్థాయిలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలను ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, వారి సహకారంతో ఎలా విజయవంతం చేయాలో నిపుణులు వివరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ బండి నరసింహులు, ఎంపీపీ ప్రతినిధి లావేటి రాజగోపాల్ నాయుడు, ఎంపిడిఓ ఆనందరావు, డిప్యూటీ ఎంపిడిఓ శ్రీనివాసరావు హాజరయ్యారు. టిఓటి (ట్రైనర్ ఆఫ్ ట్రైనర్స్) గా సీతారాం కార్యక్రమాన్ని నడిపించారు. గ్రామాలను మరింత పరిశుభ్రంగా మరియు పచ్చగా మార్చేందుకు ప్రతి పంచాయతీ పెద్దలు, కార్యదర్శులు ప్రజలతో కలిసి కృషి చేయాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రకృతి వ్యవసాయంతో నవధాన్యాల సాగు- రైతులకు ద్విగుణ ఫలితం

విశాలాంధ్ర-మెంటాడ:మెంటాడ మండలంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ఆర్.టి.యల్ (రీజనల్ థిమాటిక్ లీడ్) ప్రకాష్ , అదనపు డీపీఎం స్వామి నాయుడు జె.ఆర్.పి.ఇ మెర్సీ మంగళవారం మెంటాడ గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. రాబోయే రబీ వరి సాగుకు ముందు నవధాన్యాలు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలనుఈసందర్భంగావివరించారు.అధికారులు మాట్లాడుతూనవధాన్యాల సాగు ద్వారా భూసారం గణనీయంగా పెరుగుతుందని, పంటకు కావలసిన యన్.పి.కె (నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాష్) సహజ సిద్ధంగా లభిస్తుందని, ఫలితంగా రబీ వరికి బలం చేకూరుతుందని తెలిపారు.మెంటాడ మండలంలోని తమ్మిరాజుపేట, పిట్టాడ, చింతలవలస, లోతుగెడ్డ, కైలాం గ్రామాల రైతులకు రబీ సీజన్‌లో ఒకే రకమైన పంట కాకుండా డ్రై-సోయింగ్ పద్ధతిలో ఆకుకూరలు, కాయగూరలు, తృణధాన్యాలు, దుంపజాతి పంటలను కూడా సాగు చేయాలని సూచించారు. దీంతో రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాక పురుగులు, తెగుళ్ల ఉధృతి తగ్గుతుందని నిపుణులు తెలిపారు.ఇక ప్రకృతి వ్యవసాయ ప్రయోగాలలో భాగంగా మెంటాడ మండలానికి చెందిన బి.వి.జీ అప్పలనాయుడు తన వ్యవసాయ క్షేత్రంలో యం.టి.యు-1121 వరి విత్తనాన్ని 5ఐ5 పద్ధతిలో నాటారు. ఈ ప్రయోగంలో తడిబరువు ప్రకారం 17.7 ఐ 162 = 2,867.4 కిలోల దిగుబడి రావడం విశేషంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక రైతులు, యం.టి సన్యాసినాయుడు, అనురాధ, శ్రీరామ్, తదితరులు హాజరయ్యారు.

20 అడుగుల సర్వీస్ రోడ్డును నిర్మించండి

విశాలాంధ్ర-చీపురుపల్లి :చీపురుపల్లి పట్టణ పరిధిలో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి రిక్షా కాలనీ కొత్త అగ్రహారం తదితర ప్రాంతాలకు 20 అడుగుల సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలని స్థానికులు చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావును కోరారు. చీపురుపల్లి లోని రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనుల వద్ద ఎమ్మెల్యే కళా వెంకట్రావు వాహనాన్ని స్థానికులు నిలుపుదల చేశారు. పేదలు ధనికులు వ్యత్యాసం చూస్తూ పేదల ఇళ్లను కూలదోసి ధనికుల ఇళ్లను ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇరుకు రహదారిని ఏర్పాటు చేస్తున్నారంటూ పలువురు స్థానికులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే వాహనాన్ని నిలుపుదల చేస్తూ స్థానికులు సమస్యలను వివరించినప్పటికీ ఎమ్మెల్యే కళా వెంకట్రావు కార్యాలయానికి రావాలని సమస్యను చెప్పాలని వివరించారు. ఈ నేపథ్యంలో రిక్షా కాలనీ కొత్త అగ్రహారం తదితర ప్రాంతాల మహిళలు కాలనీవాసులు స్థానిక పార్టీ కారణం చేరుకొని ఎమ్మెల్యేకు వింత పత్రాన్ని అందజేశారు. 12 అడుగుల రహదారి కారణంగా అత్యవసర సమయాల్లో ఫైర్ ఇంజన్ గాని 108 వాహనం గానీ తమ ప్రాంతాలకు రాలేదని ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కళా వెంకట్రావు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి జరుపుతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామనాయుడు, ఇజ్జిరోతు రాంబాబు, పలువురు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంధాలయాలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా కాకూడదు

విశాలాంధ్ర- విజయనగరం ఫోర్ట్:గ్రంథాలయాల సంస్థలు రాజకీయ పునరావాస కేంద్రాలు కాకూడదని, గ్రంథాలయ సంస్థల చైర్మన్లను, సభ్యులను రాజకీయ ప్రమేయం లేని విజ్ఞానవంతులను, గ్రంథాలయ ఉద్యమకారులను నియమించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నాల బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం గురజాడ జిల్లా స్మారక కేంద్ర గ్రంథాలయంలో నవ్యాంధ్ర ప్రజా గ్రంథాలయ ఆధ్వర్యంలో విజ్ఞాన నిధులు - మన గ్రంథాలయాలు అన్న అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి వారధలని,అటువంటి గ్రంథాలయాల సంస్థలకు రాజకీయ రంగు పులమకుండా అభ్యుదయ భావజాలం,సమాజ హితం కోసం నిరంతరం పోరాటం చేసే వ్యక్తులను గ్రంథాలయ సంస్థలకు చైర్మన్లు,సభ్యులుగా నియమిస్తే గ్రంథాలయులు మరింత అభివృద్ధి సాధిస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు నవ్యాంధ్ర ప్రజా గ్రంథాలయం వ్యవస్థాపకులు పి. షణ్ముఖరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ప్రజా గ్రంథాలయ కార్యదర్శి ఈపు విజయ్ కుమార్,నాస్తిక సమాజం జిల్లా అధ్యక్షుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోటీలకు విద్యార్థులు నుండి విశేష స్పందన

విశాలాంధ్ర - బొబ్బిలి : శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని స్వర్ణ కుమారి ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 20 వరకు జరుగు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు వ్యాచరచన క్విజ్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.

విశాలాంధ్ర బుక్ హౌస్ సందర్శించిన ఏఎంసీ చైర్మన్

విశాలాంధ్ర -రాజాం:రాజాం పట్టణం పాలకొండ రోడ్డులో విశాలాంధ్ర బుక్ హౌస్ నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శన మొబైల్ వాహనం మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం గురించి సమాచారం అందుకున్న రాజాం ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి గురువాన నారాయణరావు ప్రత్యేకంగా సందర్శించి పుస్తక ప్రదర్శనను పరిశీలించారు. తనకు ఇష్టమైన పుస్తకాలను కూడా అక్కడే కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నాకు కావలసిన రకరకాల పుస్తకాలు ప్రతి సంవత్సరం విశాలాంధ్ర సంచార వాహనంలోనే దొరుకుతాయి. అందుబాటులో ధరలు, మంచి నాణ్యత, విభిన్నమైన పుస్తకాల సమాహారం ఉండటం విశేషం. ఈ మొబైల్ వాహనం రాజాం వచ్చేదానికి మేమంతా ఎదురుచూస్తుంటాం" అని తెలిపారు.అలాగే, పాఠకుల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని అన్ని తరహాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని ప్రతి పుస్తక ప్రేమికుడు వినియోగించుకోవాలని నారాయణరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సీనియర్ జర్నలిస్టులు అక్షరస్వరం పత్రిక ఎడిటర్ ఉరిటి.జగదీశ్వరరావు, రాజాం వాణి పత్రిక ఎడిటర్ గుడిబండ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర -గుర్ల:మండలంలో గుజ్జింగివలస గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సర్పంచ్ రెడ్డి పద్మావతి ఆధ్వర్యంలో చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి పారిశుద్ధ్య పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.పారిశుద్ధ్య కార్మికులతో కాలువలలో పేరికిపోయిన చెత్తను తొలగించి,కాలువలను శుభ్రపరచరు. కాలువలలో చెత్త చెదారం వేయడం వల్లన మురుగు నీరు ఎక్కడి అక్కడ నిల్వ ఉడడంతో ఆరోగ్య సమస్యలు వస్తాయని,గ్రామ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించాలని సర్పంచ్,కార్యదర్శిలు తెలిపారు.గ్రామంలో గడిచిన మూడు రోజుల నుండి పనులు చేయిస్తున్నామన్నారు.

విద్యార్థులకు క్రీడా షూస్ వితరణ

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మండలంలోని చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఎస్ కోట పట్టణానికి చెందిన ఛాంపియన్స్ స్పోర్ట్ హబ్ అధినేత వేమ లి విద్యాసాగర్, తండ్రి వేమలి అప్పారావు 50 వేల రూపాయలు విలువ వైనా క్రీడా షూస్ ను అందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడా షూస్ వితరణ జరిగే విధంగా కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయులు పొట్నూరు శ్రీరాములకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో పేద విద్య క్రీడాకారులు షూస్ కొనుక్కోలేని స్తోమత లేని వారిని చెప్పగానే సాగర్ ఆయన తండ్రి అప్పారావు స్పందించి ఈ రకమైనటువంటి పెద్ద మొత్తంలో సాయం చేసినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందంతరపున కృతజ్ఞతలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు

గ్రామకంఠం హక్కు పత్రాల మంజూరుపై అభ్యంతరాల స్వీకరణ

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో గరుగుబిల్లి గ్రామంలో మంగళవారం గ్రామ కంఠం మరియు విస్తరించిన గ్రామ కంఠంలో ఉన్న ఖాళీ స్థలాలకు హక్కు పత్రాలు ఇవ్వడానికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించడానికి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన స్వామిత్వ గ్రామ సభలో అభ్యంత రాలను స్వీక రించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇ.గౌరినాయుడు, ప్రత్యేక అధికారి చందక శ్రీరాములనాయుడు, ఎంపీటీసీ చిరంజీవి నాయుడు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వరపుల శంకరరావు, పంచాయతీ కార్యదర్శి గౌర్నాయుడు సచివాల సిబ్బంది పాల్గొన్నారు

పదవ తరగతి ఫలితాల్లో మెరుగైన ర్యాంకులు సాధించాలి

జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పదవ తరగతి ఫలితాల్లో జిల్లా రాష్ట్రస్థాయి ర్యాంకుల్లో ముందంజలో నిలవాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి సూచించారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన విద్యా విభాగ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రతిభను కొలిచే మొదటి ప్రమాణం వారి ర్యాంకేనని ఉపాధ్యాయులు ప్రత్యేక వ్యూహాలు రూపొందించి విద్యార్థులను మెరుగైన ఫలితాల కోసం ప్రోత్సహించాలని సూచించారు. తక్కువ పర్ఫార్మెన్స్ ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అదనపు బోధన అందించాలని, పాఠశాల విడిచిపెట్టే వారి సంఖ్యను తగ్గించేందుకు చురుకైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు మించి ర్యాంకులు సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలల్లో శుభ్రత, పరిశుభ్ర వాతావరణం, పిల్లల్లో చదువు పట్ల ఆసక్తి పెంచడం వంటి అంశాలను ప్రాధాన్యంగా చూడాలని ఆదేశించారు. అదే విధంగా మధ్యాహ్న భోజనం నాణ్యతపై దృష్టి పెట్టి మెనూను కచ్చితంగా పాటించాలని, అన్నం వండేటప్పుడు 'వార్చడం' పద్ధతి పూర్తిగా మానుకోవాలని,గ్యాస్ స్టౌ మీదే ఆహారం తయారు చేయాలని సూచించారు. పాఠశాల ఆర్వో ప్లాంట్ల నిర్వహణ బాధ్యత హెడ్‌మాస్టర్లదేనని, ఆర్వో ప్లాంట్లు లేని పాఠశాలలకు త్వరలోనే ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మరుగుదొడ్లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. డీఈవో మాణిక్యం నాయుడు మాట్లాడుతూ, గత సంవత్సరం 87% పాస్ రేట్‌తో రాష్ట్రంలో జిల్లా ఏడవ స్థానంలో నిలిచిందని, ఈసారి మరింత మెరుగైన ఫలితాలు సాధనకు ఉపాధ్యాయులందరూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డిసెంబర్ 5 లోపు మొత్తం సిలబస్ పూర్తి చేసి, 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యత, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగిస్తామని తెలిపారు.పిల్లల శారీరక దృఢత్వం కోసం పాఠశాలల్లో ఆట స్థలాలు సక్రమంగా ఉండాలని, పిల్లల భద్రత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని అన్నారు. సమావేశం అనంతరం ఉత్తమ సేవలందించిన స్కౌట్ మాస్టర్స్‌ను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.రామారావు,సోషల్ వెల్ఫేర్ డీడీ, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ, ఎంఈవోలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

మహిళలు మరియు బాలికల భద్రతే ప్రధాన లక్ష్యం

మహిళా పోలీసు స్టేషన్ సిఐ ఇ. నరసింహమూర్తి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ ఆదేశాలతో విజయనగరం మహిళా పోలీసు స్టేషన్ సిఐ ఇ. నరసింహమూర్తి స్థానిక తోటపాలెంలో గల శ్రీ విజ్ఞాన్ జె వి ఎస్ జూనియర్ కళాశాల, కె.ఎల్ పురం లో గల శ్రీ లక్ష్మి గణపతి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, శక్తీ యాప్, డిజిటల్ అరెస్ట్, పోక్సో చట్టం, మహిళా భద్రత, రహదారి భద్రత గంజాయి, మాదకద్రవ్యాలు వలన కలిగే అనర్దాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసు స్టేషన్ సిఐ ఇ. నరసింహమూర్తి మాట్లాడుతూ సైబరు నేరాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు సరైన అవగాహన లేకపోవడం వలన సోషల్. మీడియాలో ప్రచారమయ్యే విషయాలు నిజమని భావించి, డబ్బులను పోగొట్టుకున్నారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు చేసే కాల్సుకు స్పందించవద్దని, వారు పంపే లింకులపై క్లిక్ చేయవద్దని, ఇతరులతో ఒటిపి నంబర్లును షేర్ చెయ్యవద్దన్నారు. ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్టు పేరుతో నేరగాళ్ళు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. మీ పేరుతో కొరియర్ వచ్చిందని, ఆ ప్యాకెట్లో నిషేధిత డ్రగ్స్ దొరికాయని, విచారణకు హాజరుకావాలని, డిజిటల్ అరెస్టు చేసామని బెదిరింపులకు పాల్పడుతూ, డబ్బులనుదోచుకుంటున్నారన్నారు. రహదారి భద్రత పట్ల కూడా విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మైనరు డ్రైవింగుకు పాల్పడవద్దని, లైసెన్సు లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. రహదారి భద్రత నియమాలు పాటించాలన్నారు. మహిళల భద్రతకు పోలీసుశాఖ చాలా చర్యలు చేపడుతుందని, ఇందుకుగాను ప్రత్యేకంగా శక్తి యాపన్ను అందుబాటులోకి తీసుకొని వచ్చిందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ మొబైల్స్ తప్పనిసరిగా శక్తి యాప్ను డౌన్లోడు చేసుకోవాలన్నారు. ఎవరికైనా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడినపుడు మొబైల్ ఫోనులోని శక్తి యాప్ ఎస్.ఓ.ఎస్. బటన్ క్లిక్ చేస్తే, దగ్గరలో ఉన్న పోలీసు సిబ్బంది క్షణాల్లో మీ వద్దకు చేరుకొని రక్షణ కల్పిస్తారని తెలిపారు. చాలామంది విద్యార్థులు 18సం.లు నిండకుండానే లైంగిక నేరాల్లో చిక్కుకోవడం వలన వారిపై పోక్సో కేసులు నమోదవు తున్నాయన్నారు. ఈ కేసుల్లో నిందితులుగా అరెస్టు అయితే విద్యార్థి జీవితం నాశనం కావడంతోపాటు, జైలుశిక్ష విధించబడుతుందన్నారు. విద్యార్థులు లక్ష్యంపై దృష్టి పెట్టుకొని, చదువుకోవాలని ఇతరులపట్ల ఆకర్షితులు కావద్దని, వారు చెప్పే మాయమాటలు నమ్మి, జీవితాలను నాశనం చేసు కోవద్దన్నారు. విద్యార్థులు గంజాయి, ఇతర మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి గురించిన సమాచారం ఏదైనా తెలిస్తే డయల్ 100/112 కు లేదా 1972 కు గాని వెంటనే తెలియజేయాలని విద్యార్థులను సిఐ ఇ. నరసింహమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ ఎస్ఐ శిరీష, శక్తి బృందం కానిస్టేబుళ్ళు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

భద్రతా చర్యలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు

జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, ఐపిఎస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన మావోయిస్టుల ఎన్కౌంటర్ దృష్ట్యా , రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో మావోయిస్ట కదలికల నేపథ్యంలో మావోయిస్టులు సరిహద్దు ప్రాంతాల నుంచి ఇతర జిల్లాలకు తప్పించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని ముఖ్య కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉండే పాత నేరస్తులపై కూడా నిఘా పెట్టినట్టు తెలిపారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా కదలికలు గమనించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు లేదా 100/112 కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

పూర్వ స్థితికి క్రీడామైదానం.. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పట్టణ యువనాయకుడు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : పట్టణంలోని విశాఖ రహదారి పక్కన చేపట్టిన కాలువల పని శిధిలాలతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం డంపింగ్ యార్డులా తయారయింది. గత మూడు నెలలుగా ఏపుగా తుప్పలు పెరిగి పాములు కూడా చేరాయి. క్రీడల సాధనకు పనికి రాకుండా పోయింది. స్థానిక యువ నాయకుడు వాకాడ బాలేశ్వరభరత్ అలియాస్ బాలు, మూడవ వార్డు సభ్యుడు కాపుగంటి శ్రీనివాసరావు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సుమారు యాభైవేల రూపాయలు వెచ్చించి డంపింగ్ చేయబడిన శిధిలాలను, డొంకలను తొలగించడమే కాకుండా మైదానాన్ని పూర్వస్థితికి తీసుకు వచ్చారు. ఇందుకోసం గత మూడురోజులుగా డ్రోజర్, జె.సి.బి.ని ఉపయోగించి లెవెల్ చేయడమే కాకుండా, శిధిలాలను బయటకు తరలించేందుకు పది ట్రాక్టర్లను ఏర్పాటుచేసారు. పి.యమ్.శ్రీ ఫండ్స్ పాఠశాలకు విడుదల కావాలంటే ప్రహరీ గోడ తప్పనిసరిగా ఉండాలని, పడమర దిక్కున పోయిన గోడను పునర్నిర్మించేందుకు, నడక, పరుగు సాధనకు ట్రాక్, ఇరవై సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు కోసం ఇంకా ఐదు లక్షలు అవసరమవుతాయని, శాసన, పార్లమెంట్ సభ్యుల నుండి నిధుల కోసం ప్రయత్నించాలని గ్రామ పెద్దలు సూచించారు. దాసరి కమ్యూనిటీ రాష్ట్ర డైరెక్టర్ నానిగిరి రమణాజీ, ఉపసర్పంచి మోపాడ కుమార్, మాజీ యమ్.పి.టి.సి. సభ్యుడు ఆదారి రమేష్, దొడ్డి సూర్యారావు, న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ, పాత్రికేయులు యస్.సీత రాజు, దాడి ప్రసాద్, పొట్నూరు రాజేష్ కుమార్ క్రీడా మైదానంలో జరుగుతున్న పనులు పరిశీలించి, సూచనలు యిచ్చిన వారిలో ఉన్నారు. స్వచ్ఛందంగా పనిచేస్తున్న బాలు, వాసులను పట్టణవాసులు, ముఖ్యంగా యువత అభినందించారు.

సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - తెర్లాం : మండలం లో అరసబలగ గ్రామ సర్పంచ్ సాయిరాం మంగళవారం ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కేకే రంగారావు (బేబీనయన) ను కలసి అరసబలగ గ్రామ ప్రజా సమస్యలను ఎమ్మెల్యే తో వివరించామని ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్‌తో పాటు ఆ గ్రామ పలువురు టిడిపి కార్యకర్తలతో ఎమ్మెల్యేను కలసి మా గ్రామంలో ఉన్న సమస్యలును వివరించామని, అభివృద్ధి కోసం సహకరించాలని తెలిపామని అరసబలగ గ్రామ సర్పంచ్ విలేకర్ల తో తెలిపారు.

చట్టప్రకారమే దత్తత

విశాలాంధ్ర - గంట్యాడ : గంట్యాడ ప్రాజెక్టులో నవంబర్ నెల దత్తత అవగాహన మాసోత్సవాల భాగంగా ప్రాజెక్ట్ మీటింగ్ హాజరు కావటం జరిగింది.. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలకు దత్తత ప్రక్రియ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను దత్త త తీసుకొని విధంగా ప్రోత్సహించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. ఎ దత్తత ఎలా చేయాలి, దరఖాస్తు ప్రక్రియ ఎలా ఉంటుంది, అర్హతలు ఏమిటి, ఏ వయస్సు పిల్లలను దత్తతకు ఇస్తారు అనే అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే బాలల హక్కుల వారోత్సవం సందర్భంగా, పిల్లల హక్కులపై కూడా వివరించి, అంగన్వాడి కార్యకర్తలు తమ గ్రామాలలోని అక్షర బాలికలకు మరియు తల్లులకు ఈ సమాచారాన్ని చేరవేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గంట్యాడ సిడిపిఓ ఉమ భారతి బాలల పరిరక్షణ విభాగం నుండి ప్రొటెక్షన్ ఆఫీసర్ బి. రామకోటి, మేనేజర్ త్రివేణి, సత్య వేణి సోషల్ వర్కర్ హాజరు కావటం జరిగింది.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణంలో ఉన్న పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూటమి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ, రైతులు తమ ధాన్యాన్ని దళారులకు కాకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు సకాలంలో డబ్బులు అందక ఎన్నో కష్టాలు పడ్డారని, పందులు, పందికొక్కులు బారిన పడకుండా ధాన్యాన్ని కాపాడుకునే పరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత, ధాన్యం మిల్లులకు వెళ్ళేలోపే రైతుల అకౌంట్ లో డబ్బులు వేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు..గత ఏడాది కంటే, ఈ సంవత్సరం రైతులకు ప్రోత్సాహకం ఎక్కువ ఉంటుందని, సమర్థవంతమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతిబాటలో నడుస్తుందని అన్నారు..అలాగే, మళ్ళీ ఈ నెలలో మరొక తుఫాను వచ్చే సూచనలు ఉన్నందున రైతులంతా అప్రమత్తంగా ఉండి ఈనెల 22 లోపు తమ పంటకు సంబంధించిన కోతలను పూర్తిచేసుకోవాలని, అదేవిధంగా బడిపలను దృఢంగా వేసుకోవాలని సూచించారు.విశాఖలో జరిగిన సిఐఐ సమ్మిట్ వలన మన రాష్ట్రానికి ఎంత గొప్ప భవిష్యత్తు లభించబోతుందో అనేది ఒక సూచిక అని తెలిపారు.. హైదరాబాదు వంటి మహానగరానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపుతెచ్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడు ది అని, మళ్ళీ ఇప్పుడు అలాంటి సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యత చేపట్టారని, వారికి తోడుగా నిజాయితీకి మారుపేరు అయిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పనినే దైవంగా భావించే నారా లోకేష్ ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో మన రాష్ట్రాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళి, యువతకు బంగారు భవిష్యత్తు కల్పిస్తారని తమకు పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామ్మూర్తి, నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ గిరడ అప్పలస్వామి , పీఏసీఎస్ చైర్మన్ బేతనపల్లి శ్రీరామ్మూర్తి, బొబ్బిలి తహశీల్దార్ ఎం.శ్రీను, సివిల్ సప్లై ఉప తహశీల్దార్ రెడ్డి సాయి కృష్ణ కుమార్, బాడంగి సివిల్. సప్లై ఉప తహశీల్దార్రె, స్వర్ణ లత ,వెన్యూ ఇన్స్పెక్టర్ కొల్లి రామ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి మజ్జ శ్యాంసుందర్, మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్య నారాయణ, బాడంగి మండల టీడీపీ అధ్యక్షులు తెంటు రవి, మత్స్యకార సహకార సంఘం చైర్మన్ కంచి వెంకట్రావు, పట్టణ టిడిపి కార్యదర్శి పిరిడి ఈశ్వరరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి ముగడ అనిల్, బీజేపీ నాయకులు జాగాన త్రినాథ, గోపాలరాయుడు పేట ఛానల్ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి రామారావు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ, పట్టణం టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల వారోత్సవాలు

విశాలాంధ్ర - గరివిడి : బాలల హక్కుల వారోత్సవంలో అవగాహన కార్యక్రమం గరివిడి మండలంలోని అర్తమూరు జడ్పీహెచ్ పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవం సందర్భంగా గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎన్.ఆరుద్ర, హెడ్‌మాస్టరు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలికలకు పోషకాహారం ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత అవసరం, విద్యపై శ్రద్ధ వహించి లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా బాల్య వివాహాలు సమాజానికి హానికరం కాబట్టి ఎవరూ అలాంటి నిర్ణయాలు తీసుకోకూడదని బాలికలకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎస్.భారతీ, అర్తమూరు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు బాలికలు పాల్గొన్నారు.

లేగ దూడలు ప్రదర్శన

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లాం మండలంలో మంగళవారం ఆమిటి గ్రామంలో లేగ దూడలు ప్రదర్శన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కే. మురలీకృష్ణ, డిఎల్‌డిఏ ఈఓ డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ బి.శ్రీనివాశ్, డాక్టర్ జే.నరేంద్ర కుమార్, డాక్టర్ ఈ.అరుణ, బాడంగి మండలం నుండి డాక్టర్ ఎం. సత్యనారాయణ, డాక్టర్ ఎం.సతీష్ కుమార్, గ్రామ సర్పంచ్ లవన్ కుమార్, ఎంపిటిసి ఈశ్వరరావు, తెర్లాం మండల పశువైద్య సహాయకులు మరియు పాడి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 40 లేగ దూడలుకు గాను ముగ్గురు పాడి రైతులకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇచ్చారు. మిగిలిన పాడి రైతులందరికీ బహుమతులు ఇవ్వడం జరిగింది అని డాక్టర్ నరేంద్ర కుమార్ విలేకర్‌లతో తెలిపారు.

ధాన్యం కొనుగోలుపై రైతు సేవ సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర - భోగాపురం : మండల ప్రత్యేక అధికారి జె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, మండలం రెవెన్యూ అధికారి రమణమ్మ, మండల వ్యవసాయాధికారిణి కె. హైమావతి, సిహెచ్డిటి మురళీ సమక్షంలో మంగళవారం మండల కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రైతుసేవా కేంద్రం సిబ్బందికి, టెక్నికల్ అసిస్టెంట్స్‌కు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ నుంచి వచ్చిన సాంకేతిక బృందం సిబ్బందికి వివిధ సాంకేతిక అంశాలపై వివరించారు. ముఖ్యంగా షెడ్యూల్ తయారీ, తేమ పరీక్ష జిఎల్టి జనరేషన్, ట్రక్‌షీట్ జనరేషన్,ఎఫ్టిఓ జనరేషన్ వంటి ప్రాసెస్‌లపై విశదీకరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అందరూ తప్పనిసరిగా సూచనలు పాటిస్తూ పారదర్శకంగా, సక్రమంగా కొనుగోలు చేయాలని వ్యవసాయాధికారి కె. హైమావతి సూచించారు.

నేటి నుండి శిక్షణ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని 29 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, విఓలు, ఎమ్మార్పీలు, గ్రీన్ అంబాసిడర్లు వంటి గ్రామ స్థాయి ప్రతినిధులకు నేటి నుండి మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. సూర్యనారాయణ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలు బుధవారం నుండి శుక్రవారం వరకు కొనసాగనున్నాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. థీమ్ -5లో భాగంగా పరిశుభ్రత మరియు పచ్చదనం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ చెత్తతో సంపద గ్రామ పరిశుభ్రత పర్యావరణ స్థిరత్వం లక్ష్యాల సాధనకై ఈ శిక్షణలను చేపడుతున్నామని ఎంపీడీఓ అన్నారు. ప్రతి పంచాయతీ నుండి ఇద్దరు ప్రతినిధులను ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణకు హాజరయ్యే ప్రతినిధులు ఆధార్ కార్డు మరియు దానికి లింక్ అయిన ఫోన్ నంబర్‌ను తెచ్చుకోవాలని సూచించారు. అలాగే 19న సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా తరగతులు. 20న గ్రామాల్లోని మహిళా సంఘాల విఓలు, అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రతి గ్రామంలోని పొదుపు సంఘాల నుండి ఇద్దరు సభ్యులకు శిక్షణ. 21న గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు, ఎంఆర్పీలకు కూడా శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయి. గ్రామాల్లో శుభ్రత-పచ్చదనం కార్యక్రమాలను బలోపేతం చేసి పర్యావరణ పరిరక్షణను పెంపొందించేందుకు ఈ శిక్షణలు ఎంతో దోహదం చేస్తాయని ఎంపీడీఓ సూర్యనారాయణ పేర్కొన్నారు.

సీఐఐ సమ్మిట్ విజయంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్షం

టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ గుమ్మడి గణేష్

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్రానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు,విజయాన్ని చెడగొట్టేందుకు ప్రతిపక్షం కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తోందని, టీఎన్ఎస్ఎఫ్ ఎస్.కోట నియోజకవర్గ జనరల్ సెక్రటరీ గుమ్మడి గణేష్ తీవ్ర విమర్శలుగుప్పించారు. రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు, వేలాదిమంది యువతకు ఉద్యోగాలు వచ్చే ఈ కీలక సమయంలో ప్రతిపక్షం అసత్యాలతో దారి మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆయన ఫైరయ్యారు. భారీ పెట్టుబడులు భారీ అవకాశాలు సమ్మిట్‌లోనే రూ.13.25 లక్షల కోట్లపెట్టుబడి, ప్రతిపాదనలు, సుమారు 16లక్షల, ఉద్యోగావకాశాలు సృష్టించే అవకాశం ఉందని గణేష్, వెల్లడించారు. పోర్టులు, ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్, ఇన్ఫ్రా, ఐటీ, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడులు భారీగా రానున్నాయని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి పాల్గొనటంతో రాష్ట్ర ప్రతిష్ట పెరిగింది ఈ సదస్సుకు మొత్తం 4971 మంది ప్రతినిధులు, 30 దేశాలు, 300 కంపెనీలు పాల్గొనడం ఆంధ్రప్రదేశ్ పెట్టుబడి మ్యాప్‌లో తిరిగి ప్రత్యేక గుర్తింపు సాధించినట్లు గణేష్ పేర్కొన్నారు. యువజన శ్రామిక శాఖ, పరిశ్రమ శాఖ సమన్వయంతో ప్రభుత్వం సమగ్ర ఏర్పాట్లు చేసినందువల్లే సదస్సు అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించిందన్నారు.

వైసిపి ప్రభుత్వంపై గణేష్ తీవ్ర విమర్శలు : గతప్రభుత్వకాలంలో పెట్టుబడి వాతావరణం దెబ్బతిన్నది విద్యుత్ సంక్షోభం తీవ్రతరం అయ్యింది.లా అండ్ ఆర్డర్ పరిస్థితులు నియంత్రణ తప్పాయిఈ కారణాల వల్ల పరిశ్రమలు రాష్ట్రాన్ని దూరం చేసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యలన్నీ పరిష్కరించి పెట్టుబడిదారులకు నమ్మకం కల్పించినందువల్లే సీఐఐ సమ్మిట్ ఘనవిజయం సాధించిందన్నారు.

భవిష్యత్తు యువతదే తప్పుడు ప్రచారాలకు లోనుకాకండి : సీఐఐ సదస్సు ద్వారా వచ్చిన ప్రతిపాదనలు త్వరలోనే ఉన్నత స్థాయి ప్రాజెక్టులుగా మారతాయని, ఈ పెట్టుబడులు యువతకు భారీ అవకాశాలు తీసుకొస్తాయని గణేష్ విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రతిపక్షం చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, రాబోయే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు.

జిందాల్ అవినీతిపై సిబిఐ దర్యాప్తు చేపట్టండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట (రూరల్) : బొడ్డవరంలో జిందాల్ నిర్వాసితులను ఉద్దేశించి ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది లాలుచితోటే 36 లక్షలు చేతులు మారిన బినామీలు 12 మందే కాదు ఇంకా చాలా అవినీతి ఉందని జిందాల్ వ్యవహారంలో ఉన్న మొత్తం అవినీతిపై సిబిఐ దర్యాప్తు జరిపించాలని డిమాండ్చేసారు జిరాయితి రైతులకు ఇచ్చిన రేటుతో సరి సమానంగా డి ఫామ్ రైతులకు రెవిన్యూ అధికారులు లాలూచీ తో సొమ్ము చెల్లించారని వాటిపైని కూడా దర్యాప్తు చేయాలని భూములు కోల్పోయిన అసలైన నిర్వాసితులకు ఉద్యోగాలు ట్రైనింగు, వేతనం ఇవ్వకుండా సుమారు 65 మంది బినామీలకు ఇప్పటికీ ఉద్యోగాల పేరుతో సొమ్ము చెల్లిస్తున్నారని దీనిపైన కూడా దర్యాప్తు జరపాలన్నారు జిందాల్ కంపెనీ కోసం సేకరించిన భూముల కాంపౌండ్ వాల్ వేసి మరి ప్రైవేటు వ్యక్తులకు అమ్మిన విధానంపై కూడా దర్యాప్తు జరపాలన్నారు. మొత్తం జిందాల్ వ్యవహారం, భూ సేకరణ, నష్టపరిహారం చెల్లింపులు, ఉద్యోగ నియామకాలు, ఆర్ అండ్ ఆర్ తీవ్రమైన అవినీతి జరిగినందున సిబిఐ దర్యాప్తు జరిపి నిజాలు నెగ్గ తేల్చాలని జగన్ కోరారు బినామీ దారుల పేరుతో 12 మందికి నోటీసులు ఇచ్చిన పై అధికారులు ఇనామీ దారులకు సొమ్ము చెల్లింపులో భాగస్వామ్యులైన ఆర్డీవో నుంచి వీఆర్వో వరకు అందరినీ ఉద్యోగాలను తొలగించాలని డిమాండ్ చేశారు.

26న జిల్లాలో అంచనాల కమిటీ పర్యటన

విశాలాంధ్ర - విజయనగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంచనాల కమిటీ ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించనుంది. 25వ తేదీ రాత్రికి విశాఖపట్టణం చేరుకోనున్న కమిటీ నాలుగు రోజుల పాటు ఉత్తరాంధ్ర పరిధిలోని విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పర్యటించి పలు అధికారిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కానుంది. 29వ తేదీ రాత్రికి శ్రీకాకుళం నుంచి నేరుగా రైలు మార్గంలో కమిటీ విజయవాడ చేరుకోనుంది. ఏపీ లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ ఈ మేరకు షెడ్యూల్ తో కూడిన ఓ ప్రకటన విడుదల చేశారు. ఛైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు అధ్యక్షతన కమిటీ సభ్యులైన శాశనసభ్యులు భూమా అఖిల ప్రియ, నిమ్మక జయకృష్ణ, బండారు సత్యానందరావు, కందుల నారాయణరెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, పార్థసారధి వాల్మీకి, పాసిం సునీల్ కుమార్, యేలూరి సాంబశివరావు, శాశన మండలి పెనుమత్స వి.వి. సూర్య నారాయణరాజు, వరుదు కళ్యాణిలు నాలుగు రోజుల పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించనున్నట్లు వివరించారు. పర్యటనలో భాగంగా 26వ తేదీన నగరంలో పర్యాటక ప్రాంతాలను సందర్శించుకుంటూ సాయంత్రం విజయనగరం చేరుకుంటారు. 26వ తేదీ రాత్రికి రామనారాయణాన్ని సందర్శించి, రాత్రికి విజయనగరం ప్రభుత్వ అతిథి గృహంలో బస చేస్తారు. 27వ తేదీ ఉదయం పైడితల్లి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్లో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో జరిగిన పనులకు సంబంధించిన అంశాలపై సమీక్షిస్తారు. సాయంత్రం శ్రీకాకుళం బయలు దేరి వెళ్తారు.

నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలైన భూసేకరణ, ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, రైల్వే లైన్లు, ఎంఎస్ ఎంఇ పార్కులు పరిశ్రమల అభివృద్ధిపై కలెక్టర్ సమీక్షిస్తూ సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణ, అలినేషన్, కొనసాగుతున్న ప్రధాన ప్రాజెక్టులు, ఎన్‌హెచ్ 130 సిడి, రైల్వే లైన్ల పనులు, ఎంఎస్ ఎంఈ పార్కులు, ఏపీఐఐసీ పరిశ్రమల విస్తరణ వంటి విభాగాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా పనులకు స్పష్టమైన లక్ష్యాలు ఉండాలని, వాటిని నిర్దేశించిన గడువులలో పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ కేసులపై అధికారులు పూర్తిస్థాయి డేటాను సిద్ధం చేయాలని, ప్రజాభ్యంతరాలు వెంటనే పరిష్కరించాలని సూచించారు.

శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరుల వారి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణ కేంద్రంలో గల వన్ వే ట్రాఫిక్ నందు శ్రీ గౌరి సేవా సంఘం(గౌరి యూత్) ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరుల వారి మహోత్సవముల కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. గౌరీ పరమేశ్వరులకి ప్రత్యేక పూజలు నిర్వహించిననంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదం స్వీకరించి ప్రజలందరికి తన చేతుల మీదుగా వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ,పీఏసీఎస్ చైర్మన్ జీ.ఎస్ నాయుడు, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్లు నానిగిరి రామనాజీ, బంగారు నాయుడు,యూనిట్ ఇంచార్జ్ అయ్యప్ప శేఖర్, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వాకాడ బాలు, ప్రధాన కార్యదర్శి కాపుగంటి వాసు, మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ పొట్నూరు సాయి రాం,జెడ్పిటీసి అభ్యర్థి భీశెట్టి అరుణ,సెక్రటరీ సరిసా అప్పారావు, మోపాడ చిన్ని కృష్ణ,బోనంగి జ్యోతి,మల్ల నవీన్, మోపాడ కోటి మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంబరంగా కార్తీక సమారాధన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : కార్తీక మాసం చివరి మంగళవారం కావడంతో పిక్నిక్ ప్రదేశాలు కిటకిటలాడాయి. ఆర్యవైశ్య సంఘం సుమారు 10 వేల మందితో సారిపల్లి గణపతి నీడ్ గార్డెన్స్ లో ఉదయం 10 గంటల నుండి సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలు తరువాత ఆట పాటలతో, హౌసి, లక్కిడిప్ మొదలగు వినోద్ కార్యక్రమంలు నడుమ ఘనంగా కార్తీక వన సమారాధన జరిగింది. సంఘం గౌరవ అధ్యక్షులు కోలగట్ల వీరభద్ర స్వామి హాజరయ్యారు. సంఘం అధ్యక్షులు రవ్వా శ్రీనివాస్, కార్యదర్శి కాపుగంటి రవి, కోశాధికారి ఆరిశెట్టి వేణుగోపాల్ కో చైర్మన్ కాపుగంటి ప్రకాష్, కన్వీనర్ కుమ్మరిగుంట శ్రీనివాస రావులు పర్యవేక్షించారు.

నేడు అన్నదాత సుఖీభవ - పి.యం.కిసాన్ పథకం

విశాలాంధ్ర - విజయనగరం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమం బుధవారం మధ్యహ్నం 2 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు కడప జిల్లా కమలాపురం లో ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి తెలిపారు. అర్హత కలిగిన రైతు కుటుంబలకు తమ ఖాతలో 7 వేలు చోప్పున జమ చేస్తారని తెలిపారు. రెండో విడత నిధుల కార్యక్రమంలో జిల్లాలోని 2 లక్షల 27 వేల 700 రైతులకు తమ ఖాతాలో రూ.150.03 కోట్లు జమచేయడం జరుగు తుందన్నారు. మొదటి విడత నిధులు అన్నదాత సుఖీభవ ద్వారా 5,000/- మరియు కేంద్ర ప్రభుత్వం పి ఎం కిసాన్ ద్వారా?2,000/- అర్హత కలిగిన రైతు కుటుంబాలకుమరియు సాగుదారులకు తమ ఖాతాల్లో జమ చేయబడిదన్నారు. మొదటి విడత కార్యాక్రమం 02.08.2025 తేదీన ప్రారంభించబడిందన్నారు. నేడు బుధవారం రెండవ విడతగా అన్నదాత సుఖీభవ ద్వారా?5,000/- మరియు పి ఎం కిసాన్ ద్వారా?2,000/- మొత్తం=7000/- లను అర్హత కలిగిన రైతు కుటుంబాలకు విడుదల చేయను న్నారన్నారు. గౌరవ ప్రధాన మంత్రి ఈ కార్యక్రమాన్ని కోయంబత్తూరు లో ప్రారంభిస్తారన్నారు. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ప్రతి సంవత్సరం రూ. 20,000 ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. (రూ. 6,000 %-% కేంద్ర ప్రభుత్వం, ద్వారా, రూ. 14,000 %-% ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి). అర్హులైన భూమి యాజమాని రైతులకు ఖరీఫ్ లోరూ.7000/-లు,రబీలోరూ.7000/-లు, సమ్మర్లో రూ.6000/- లు మొత్తంగా కేంద్రం వాటా 6,000/-లు, రాష్ట్రం వాటారూ.14,000/- మొత్తం రైతు కుటుంబాలకు రూ. 20,000/- చోప్పున ప్రతి సంవత్సరం అందజేయ బడుతుందన్నారు. వెబ్ల్యాండ్ డేటాలో నమోదైన భూమి యజమాని రైతు కుటుంబాలు, భూములు సాగు చేస్తున్న రైతు కుటుంబాలు కూడా అర్హత లోకి వస్తాయని, తప్పనిసరిగా చేయాలని, హౌస్‌హోల్డ్ డేటా బేస్ తో అనుసంధానం చేయాలని, మరణం, అర్హత లేని కేసులపై నిరాకరణ జరుగుతుందన్నారు. సంస్థల భూముల యజమానులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ మంత్రులు, గ్రూప్ కు మినహాయించి ఇతర ప్రభుత్వ ఉద్యోగులు, రూ.?10,000 లేదా అంతకంటే ఎక్కువ పెన్షన్ పొందే వృద్ధాప్యులు తేదీగా పేరిగా), ఆదాయ పన్ను చెల్లింపుదారులు, గృహ నిర్మాణం/అక్వాకల్చర్ కోసం భూమిని మార్చినవారు అర్హులు కాదని జిల్లా కలక్టరు రాంసుందర్ రెడ్డి తెలిపారు.

హైవే కాంట్రాక్టర్‌ను వదిలేద్దామా..

- శ్మశానవాటిక నిర్మాణంపై నోరుమెదపని వైనం

- పట్టించుకోని అధికారులు, స్థానిక నేతలు

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రం జామిలోని శ్మశానవాటిక విశాఖ-రాయపూర్ రహదారి నిర్మాణంలో పూర్తిగా కోల్పోవల్సి వచ్చింది. గతంలో శ్మశానవాటికను నిర్మించి ఇస్తామని సదరు హైవే కాంట్రాక్టర్ హామీలు ఇచ్చియున్నారని, ప్రస్తుతం స్థలం ఉన్నా ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. శ్మశానం లేకపోవడంతో పాటు ఉన్న స్థలంలో తగిన సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల పలువురు దాతలు జంగిల్ క్లియరెన్స్ చేయించారు. కానీ శ్మశానాన్ని నిర్మించి ఇస్తామన్న కాంట్రాక్టర్‌పై అటు అధికారులుగానీ, ఇటు గ్రామ పెద్దలుగానీ వత్తిడి తేవకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. శ్మశానవాటికను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఇచ్చేలా సదరు కాంట్రాక్టర్‌పై వత్తిడి తేవాలని కోరుతున్నారు. ఏళ్ళు గడుస్తున్నా, మరోవైపు రహదారి పనులు దాదాపు పూర్తి కావచ్చినా నేటికీ శ్మశాన పనులు ప్రారంభించకపోవడం దారుణమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ పెద్దలు దృష్టి సారించి పనులు చేసేలా ప్రణాళికను సిద్ధం చేయాలని కోరుతున్నారు.

అందరి సహకారంతో నగరం మరింత అభివృద్ధి

విశాలాంధ్ర - విజయనగరం : అందరి సహకారంతో నగరాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని నగర మేయర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె అధ్యక్షతన నగరపాలకు సంస్థ సమావేశ మందిరంలో స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. మొత్తం 32 అంశాలను పొందుపరచగా అన్నింటికీ సభ్యులు ఆమోదం తెలిపారు. పలు విషయాలపై చర్చించారు. అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అందరి సమన్వయంతో నగరాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. మిగిలి ఉన్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. నిబంధనల ప్రకారం అధికారులు నడుచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, కమిషనర్ పల్లి నల్లనయ్య, సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, స్టాండింగ్ కమిటీ సభ్యులు అల్లు చాణక్య, జివి రంగారావు, సుంకర నారాయణస్వామి, రేగాన రూపాదేవి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి 14 రోజులు జైలు శిక్ష

విశాలాంధ్ర - రామభద్రపురం : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒక వ్యక్తికి 14 రోజులు జైలు శిక్ష పడిందని స్థానిక ఎస్సై వెళ్ళమని ప్రసాదు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సాలూరు మండలం దత్తివల గ్రామానికి చెందిన గంట సురేష్ 17వ తేదీన రామభద్రపురంలో వాహనాలు తనిఖీల్లో భాగంగా బైక్ పై వెళుతున్న సురేష్ని తనిఖీ చేయగా మద్యం సేవించి పట్టుపడ్డాడు. సురేష్‌ను మంగళవారం సాలూరు కోట్లు హాజరు పరచగా న్యాయమూర్తి హర్షవర్ధన్ అతనికి 14 రోజులు జైలు శిక్ష విధించారు అని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు తప్పవని హెచ్చరించారు.

ఆసుపత్రులలో, స్కానింగ్ సెంటర్లలో తప్పనిసరిగా ధరలు పట్టిక ఉండాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జీవనరాణి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : జిల్లాలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్, క్లినిక్స్, ల్యాబ్స్, స్కాన్ సెంటర్లు వారందరూ తప్పనిసరిగా టారిఫ్ బోర్డులను (ధరల పట్టిక) పెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ జీవనరాణి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ హాస్పిటల్‌లో ఉన్న క్లినిక్, ల్యాబ్, స్కానింగ్ సెంటర్ల వివరాలను పూర్తిగా అందరికీ కనబడే విధంగా ప్రదర్శించాలని (తెలుగు, ఇంగ్లీష్ భాషలో డిస్ప్లే చేయాలని) జిల్లాలో గల స్కాన్ సెంటర్ వారందరూ కూడా పి.సి.పి.ఎన్.డి.టి చట్టం 1994 ను అనుసరించి ఐఇసి బోర్డులను స్కాన్ సెంటర్ బయట వేచియుండు గది నందు, స్కాన్ రూమ్, లోపల తప్పనిసరిగా డిస్ప్లే చేయాలన్నారు. లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అనేటువంటి బోర్డులను ఇంగ్లీష్ మరియు తెలుగులో ప్రచురించి ప్రదర్శించాలన్నారు. ప్రతీ హాస్పిటల్ నకు ఫైర్ ఎన్‌ఓసి తప్పనిసరిగా ఉండాలని, ఎవరైనా సంతాన సాఫల్య కేంద్రాలు నడుపుతున్న ఎడల ఏఆర్‌టి, చట్టం అనుసరించి జాతీయ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ వారు మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (యం.టి.పి) రిజిస్ట్రేషన్ లేకుండా ఎవరైనా నిర్వహించినచో వారు 1971 యం.టి.పీ చట్టం ప్రకారం శిక్షకు అర్హులన్నారు.కావున యం.టి.పీ నిర్వహించేవారు తప్పనిసరిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకొని ఐదు సంవత్సరాలు నిండిన వారంతా రెన్యువల్ చేయించుకోవాలన్నారు.

రాజ్యాంగ సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకుని ఈనెల 23 న విశాఖపట్నం అంబేద్కర్ భవనంలో భీమసేన ఆధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ సదస్సు ను జయప్రదం చేయాలని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు గుర్రపు శ్రీనువాసరావు. డోల కేసవ.తెరపల్లి కోట రావు కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సదస్సు కు ముఖ్య అతిధులుగా ప్రొపెసర్. కంచె ఐలయ్య. మూడనమ్మకాల నిర్మూలన సంఘం అధ్యక్షులు బైరి నరేష్ .సీనియర్ జర్నలిస్టు తులశి చందు బహుజన కళామండలి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆతవ ఉదయ భాస్కర్ పాల్గొంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనెల ఈశ్వరరావు, సొంగ కృష్ణ, తెరపల్లి సూరిబాబు, పారశాని ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు పరిష్కార వేదిక ప్రజా దర్బార్

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఈ రోజు చీపురుపల్లి టిడిపి క్యాంప్ కార్యా లయంలో స్థానిక శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు.ప్రజలకు, పాలనకు మధ్య వారధిగా నిలిచే ఈ కార్యక్రమం ద్వారా, నాయకుడు నేరుగా ప్రజల వద్దకు చేరి, వారి కష్టాలను, అవసరాలను తెలుసుకునేందుకు ఒక చక్కటి వేదిక ఏర్పడింది అన్నారు. నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడానికి క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చారు. అందుబాటులో ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు ఎటువంటి ముందస్తు అపాయింట్‌మెంట్ లేకుండా, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. ప్రజలు ప్రధానంగా రేషన్ కార్డులు, పెన్షన్లు, ఆరోగ్యం, స్థానిక అభివృద్ధి పనులు (రోడ్లు, డ్రైనేజీ), ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల తీవ్రతను బట్టి, ఎమ్మెల్యే కళావెంకటరావు అక్కడికక్కడే సంబంధిత ప్రభుత్వ అధికారులకు ఫోన్ ద్వారా లేదా రాతపూర్వక ఆదేశాల ద్వారా తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, 'నిరుపేదలకు సంబంధించిన పనుల్లో అలసత్వం వహించవద్దు' అని అధికారులకు గట్టిగా నొక్కి చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ, "ప్రజా దర్బార్ అనేది కేవలం ఫిర్యాదుల పెట్టె కాదు, ఇది నా కుటుంబ సభ్యుల మనోగతాన్ని తెలుసుకునే వేదిక. నా నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం నా బాధ్యత. ప్రతి వారం క్రమం తప్పకుండా ఈ కార్యక్రమం నిర్వహిస్తాను" అని హామీ ఇచ్చారు. తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు, చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు నిర్వహించిన ఈ ప్రజా దర్బార్, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపేందుకు, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఒక ఉదాహరణగా నిలిచింది. ఈ చొరవపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

అయ్యప్ప స్వాములు తమ ప్రయాణంలో జాగ్రత్తలు వహించాలి

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ జీవనరాణి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రస్తుతం అయ్యప్ప స్వాములు తమ దీక్షాకాలం పూర్తి చేసుకునిశబరిమల యాత్రకు వెళ్ళేటప్పుడు నదులలో ముఖ్యంగా పంబానదిలో స్నానం ఆచరించి స్వామి యొక్క దర్శనానికి వెళ్లడం ఒక ఆనవాయితీగా వస్తుందని. అటువంటివారు స్నానం ఆచరించేటప్పుడు ముఖ్యముగా ముక్కు రంధ్రాలను నోటిని చేత్తో మూసుకొని స్నానం చేయాలన్నారు. ఆరోగ్య పరంగా అది వారికి చుట్టుపక్కల స్నానం ఆచరించే వారికి చాలా మంచిదన్నారు. దాని వలన అనేక అంటు రోగాలు అరికట్టవచ్చు అని తెలియజేశారు. ముక్కు నుండి వచ్చే ద్రవాల నుండి అనేక రకాల జబ్బులు వ్యాప్తి చెందుతాయిన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం స్వాములందరూ ఈ నియమాన్ని పాటించేందుకు ప్రయత్నం చేయాలని కోరారు.